నగరంలో పలుచోట్ల వర్షం

హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త : నగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. శనివారం ఆగ్నేయ బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో కూకట్‌పల్లి, దుండిగల్, మల్లంపేట, గండిమైసమ్మ, సూరారం, గాగిల్లాపూర్, కొండాపూర్‌లో భారీ వర్షం పడింది. శేరిలింగంపల్లి, మియాపూర్, చందానగర్, మదీనాగూడ, కెపిహెచ్‌బి, హైదర్‌నగర్, నిజాంపేట, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షంతో వాహనదారులు ఇబ్బందులకు గురవగా..రోడ్లపై వర్షం నీరు నిలిచింది.దీంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.

తమ్ముడి ప్రాణం తీసిన ఇల్లు గొడవ

ఆస్తి వివాదంతో తమ్ముడిని హత్య చేసిన అన్న

హత్యకు గురైన నవీన్ మృతదేహం

మలక్‌పేట, మే 6 ప్రభాతవార్త : ఆస్తి వివాదాల నేపథ్యంలో తమ్ముడిని అన్న హత్య చేసిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ పర్వేజ్ కథనం ప్రకారం అంబ ర్‌పేటలో నివసిస్తున్న అశోక్‌కు ఇద్దరు భార్యలు ఉన్నారు. పెద్ద భార్య కుమా రుడు మల్లేష్ (33), చిన్న భార్య కుమా రుడు నవీన్ (24) ఉన్నారు. తండ్రి, కుమారులు అందరూ అంబర్‌పేటలోని ప్రమేనగర్ కాలనీలో నివసిస్తున్నా రు. తండ్రి అశోక్ మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కె ట్‌లో పిండి గిర్నిని నిర్వహిస్తున్నాడు. కాగా నవీన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా అన్నదమ్ముల మధ్య అంబర్‌పేటలోని ఇంటి గురించి వివాదం జరుగతుంది. శనివారం మల్లేష్, నవీన్‌లు ఇద్దరు తండ్రి అశోక్‌కు ఫోన్ చేసి మహబూబ్‌మాన్షన్ మార్కెట్‌కు వస్తున్నామని చెప్పడంతో తండ్రి అశోక్ రమ్మని వారికి చెప్పాడు. తండ్రికి టిఫిన్ తీసు కుని ఇద్దరు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. నవీన్ బండి నడుపుతుండగా మల్లేష్ వెనుక కూర్చున్నాడు. మార్కెట్ వెనుక వైపుకు రాగానే వెనక కూర్చున్న మల్లేష్ కట్టర్‌తో నవీన్ గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. నవీన్ తీవ్ర గాయాలకు గురై అక్కడి కక్కడే మృతి చెందాడు. సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్ఐ పర్వేజ్, సిబ్బంది పరి స్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ప్రమోషన్ ఇవ్వకుండా వేధిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

సివిల్ సప్లై కార్యాలయం ధర్నా చేస్తున్న టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఎస్ ముజీబ్‌హుసేనీ,ఉద్యోగులు

గన్‌ఫౌండ్రి,మే 6ప్రభాతవార్త: తెలంగాణ నాన్‌గజిటెడ్ అధికారుల హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ, కార్యదర్శి విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఫౌరసరఫరాల శాఖ సంచాలకుల కార్యాలయం ముందు ఫౌరసరఫరాలశాఖ,తూనికలు,కొలతలశాఖ ఉద్యోగులతోపాటు వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తూనికలు,కొలతల శాఖలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ సాయన్నకు న్యాయంగా రావాల్సిన ప్రమోషన్ ఇవ్వకుండా వేధిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకు,వెంటనే సాయన్నకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఫౌరసరఫరాల శాఖలో అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వటంలేదన్నారు. జి.ఓ నెంబర్ 317 ప్రకారం జరిపిన విభజనలో కొందరికి అన్యాయం జరిగిందన్నారు. అందుకు స్పందించిన సంచాలకులు అనిల్‌కుమార్ సాయన్నకు ప్రమోషన్ ఇస్తామని, మిగత ఉద్యోగుల సమస్యలను వారంలో పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.ధర్నా కార్యక్రమంలో సహాఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కోశాధికారి బాల్‌రాజ్,కె.శ్రీనివాస్,నరేష్,ఖాలేద్,శంకర్, శ్రీకాంత్‌రెడ్డి, వైధిక్‌శాస్త్రి, విద్యాసాగర్,లోకేష్, సమీర్,అయాజ్,ప్రిద్వి, జగదీష్ పాల్గొన్నారు.

మీరాలంమండి మహంకాళేశ్వర దేవాలయంలో

ఆషాడ మాసం బోనాలకు ఏర్పాట్లు

చార్మినార్, మే 6 ప్రభాతవార్త : పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో ఈ సంవత్సరం ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని దేవాలయం కమిటి చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు.దేవాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం కమిటి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటి చైర్మన్‌గా గాజుల అంజయ్య, వైస్ చైర్మన్లుగా జి.అనంతయ్య, జి.బుగ్గయ్య,శృంగారం ఆత్రేయ చార్యులు,ప్రధాన కార్యదర్శిగా కాట కృష్ణ,కార్య నిరా ్వహక కార్యదర్శిగా కాట రమేష్,కోశాధికారిగా ఎ.రమేష్,సంయుక్త కోశాధికారిగా గాజుల రాహుల్,కార్యదర్శులుగా సుందర్ అగర్వాల్,ఎం.శంకర్,బి.పవన్ కుమార్,డి.సాయిలు,కాట ప్రకాష్,సిహెచ్ కిశోర్ కుమార్,సంయుక్త కార్యదర్శులుగా జి.జంగయ్య,కె.నర్సింగరావు,మహేష్ గుప్తా, సాయినాధ్, కె.వినోద్ కుమార్,జైన్,ప్రచార కార్యదర్శులుగా సి.హెచ్.శ్రీకాంత్,బి.లఖన్ కుమార్,ఎ.ధన్‌రాజ్,ఇ.శ్రీనివాస్, జి.నరేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా శివశంకర్, ఆదిత్య తాండవ కృష్ణలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం కమిటి నూతన చైర్మన్ గాజుల అంజయ్య మాట్లాడుతూ మీరాలం మండిలో బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని తెలిపారు.

పెడదారి పడుతున్న యువత

జల్సాల కోసం దొంగతనాల వైపు
చిన్న చిన్న కారణాలతో గొడవలు, హత్యలు
చిన్నవయస్సులోనే జైలుపాలవుతున్న వైనం
తల్లిదండ్రులు పట్టించుకోకపోతే అంతే సంగతులు

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: సినిమాల ప్రభావమో.. చెడు స్నేహాల ప్రభావమో గానీ.. చిన్నవయస్సునుండే కొందరు యువ కులు గాడి తప్పుతున్నారు.చిన్న చిన్న కారణా లకే స్థానికులు, స్నేహితులతో గొడవలు పడు తూ కొట్లాటలకుదిగుతున్నారు. గ్రూపులుగా ఏర్పడి రక్తం కళ్లచూస్తున్నారు. ఈక్రమంలో రౌడీలు, గూండాలతో పరిచయాలు పెంచుకొని నేర ప్రవృత్తి వైపు అడుగులు వేస్తున్నారు. తల్లిదండ్రుల మాటలు పెడచెవిన పెడుతున్నారు. చెడుసహా సాలు చేస్తూ.. జల్సాలకు అలవాటు పడి మద్యానికి బానిసలవుతున్నారు. గ్రూపులుగా ఏర్పడి ఆధిపత్యం,పంతం నెగ్గించుకోవడం కోసం హత్యలు చేయడానికి కూడా వెనకడుగు వేయడం లేదు. ఏదో ఒక నేరం చేసి జైలుపాలై...విడుదలైన తర్వాత స్థానికులను బెదిరిస్తూ దందాలు చేయడం పరిపాటిగా మారింది.దీనికి తోడు స్థానిక రాజకీయ నాయకుల అండదండలు ఉండటంతో వారిజీవితాలు నైరాలవైపు చూస్తున్నాయి. తప్పుచేశామన్న భావన వారిలో ఉండటం లేదు. 20ఏళ్ల వయస్సులోనే జైలుకెళ్లి అక్కడ కరుడు గట్టిన నేరస్తులతో పరిచయాలు పెంచుకుని బయటికి వచ్చిన తర్వాత దాదాగిరి,గూండా గిరి చూస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా రు. ఇలా నగరంలో చాలా సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా బస్తీల్లో.. తల్లిదండ్రులు కూలీపనికి, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి బయటికి వెళ్తుండగా.. పిల్లలు మాత్రం చదువులు మాని నేరగాళ్లతో దోస్తీకట్టి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి చివరకు జైలుపాలవుతున్నారు.

గతేడాది ఖైరతాబాద్‌లో కొంత మంది స్నేహితుల మధ్య జరిగిన గొడవ చినికిచినికి గాలివానై చివరకు హత్యకు దారితీసింది. పూటుగా మద్యం తాగిన పాతికేళ్ల వయస్సుగలయువకులు రూ.10వేల విషయంలో స్నేహితుడితో గొడవపడి చివరకు హత్యచేసి జైలుపాలయ్యారు. అదేవిధంగా గత కొన్నిరోజుల క్రితం బంజారాహిల్స్‌లో జరిగిన ఓ సంఘటనలో ఇంటర్ చదివే నలుగురు విద్యార్థులు రాంగ్‌రూట్‌లో వచ్చి గొడవపడ్డారనే కారణంతో ఓ వ్యక్తిపై దాడిచేసి హత్యచేసి జైలుపాలయ్యారు. అంతేకాకుండా ఇటీవల నగర శివారులో పట్టుమని 20ఏళ్లకూడా లేని నలుగురు విద్యార్థులు మరో ఇంటర్ విద్యార్థిని వేటకొడవల్లతో నరికి చంపారు పోలీసులు వారిని అరెస్ట్ చేసినా వారిలో ఎలాంటి జంకు భయం లేకపోవడం గమనార్హం.

రౌడీషీట్ తెరుస్తామన్నా భయంలేదు..

గొడవల్లో తలదూర్చే పోకిరీల పట్ల గతంలో కఠినంగా వ్యవహరించే వారు. దారికి రాకపోతే రౌడీషీటర్ తెరిచేవారు. ఎక్కడ గొడవలు జరిగినా.. శాంతి భద్రతలకు విఘా తం కలిగినా వారినే బాధ్యులుగా చేసి ముందస్తుగా స్టేషన్‌కు తరలించే వారు. అలాంటి వారికి సమాజంలో మర్యాద, గౌరవం ఉండేదికాదు, వారినిపెళ్లి చేసుకోవడానికి యువ తులు కూడా ముందుకు వచ్చే వారు కాదు. గొడవలకు, కొట్లాటలకు దూరంగా ఉండి.. ప్రవర్తనలో మార్పు వచ్చిన తర్వాత పోలీసులు రౌడీషీట్ ఎత్తివేసి మంచి వ్యక్తులుగా గుర్తింపు ఇచ్చేవారు.కానీ ప్రస్తుతం ఆపరిస్థితి మారింది. పోలీసులు తమపై రౌడీ షీట్ తెరవాలని కొందమంది పోకిరీలు, రౌడీలు కోరుకుంటున్నారని తెలిసి పోలీసులు అవాక్కవుతున్నారు. గొడవలు, కొట్లాటలు హత్యలు అత్యాచారాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్ తెరుస్తామన్న వారిలో కొంత కూడా జంకు కనిపించడం లేదని పోలీసులు అంటున్నారు. ఇటీవల కాలంలో కొంత మంది రౌడీషీటర్లలో మంచి వారిని గుర్తించి పోలీసులు రౌడీషీట్ ఎత్తివేయాలని నిర్ణయించింది. అయితే కొతమంది తమని రౌడీషీటర్లుగానే కొనసాగించాలని ఇలాగే మాకు గుర్తింపు ఉందని పోలీ సులు ముందు అన్నట్లు తెలుస్తుంది. కావాలంటే ఏదోఒక నేరంచేసి జైలుకు వస్తాంకానీ మామీద రౌడీషీట్ మాత్రం ఎత్తివేయద్దంటున్నారని పోలీసులు తెలుపుతున్నారు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే రాబో యే రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల్ని కట్టడిచేయాల్సిన బాధ్యత తల్లిదం డ్రులదేనని.. తమ పిల్లలు ఎక్కడ తిరుగుతున్నారు. ఎవరితో తిరుగుతు న్నారో గమనించాలని అనుమానంవస్తే మందలించాలని నిపుణులు తెలుపుతున్నారు.

వర్గీకరణపై మాయావతి ప్రకటన చేయాలి

ఎఆర్‌పిఎస్ డిమాండ్

సైఫాబాద్, మే 6 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు గణేష్‌మాదిగ, రాజుమాదిగ మాట్లాడుతూ బిఎస్‌పి అధినేత, యుపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి నేడు హైదరాబాద్ నగరానికి వచ్చిన సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీక రణపై పార్టీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని డిమాండ్ చేశారు. గత 28 సంవత్సరాలుగా ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ కోసం ఆనేక ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. వర్గీకరణపై బిఎస్‌పి అధినేత మాయావతి తక్షణమే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలు, ఉపకులాలకు న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. వర్గీకరణకు అనుకూలంగా మాయావతి ప్రకటన చేయాలని కోరారు. ఇప్పటికే ఆనేక రాజకీయ పార్టీలు మద్దతు పలికాయని, బిజెపి కూడా చేస్తామని ప్రకటిం చిందని వారు గుర్తు చేశారు.

భార్యతో గొడవ పడి

భర్త ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, మే 6 ప్రభాతవార్త : భార్యతో గొడ వపడి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. బుద్వేల్ శ్రీరామ్ కాలనీకి చెందిన శ్రీకాంత్ (37),శిరీష భార్యాభర్తలు. భార్యాభర్త లిద్దరు కలిసి శుక్రవారం చేవెళ్లలో జరిగిన శుభ కార్యానికి వెళ్లారు.అదే రోజు రాత్రి భర్త శ్రీ కాంత్ తిరిగి ఇంటికి వెళదామని భార్య శిరీషను కోరగా రేపు వెళదామని భార్య చెప్పింది.భార్యతో గొడవపడి శ్రీ కాంత్ ఇంటికి వచ్చేశాడు. ఇంట్లో శనివారం తెల్లవారు జామున శ్రీరామ్ నగర్‌లోని తన ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శ్రీ కాంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాధామల్లన్నగౌడ్ స్వీయచరిత్ర 'కనకమ్మ మనమడు' పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త: సినీయర్ పాత్రికే యులు రాధామల్లన్నగౌడ్ స్వీయ చరిత్ర "కనకమ్మ మనవడు" "అనుభవం నుంచి ఆణిముత్యాలు " అనే పుస్తకాల ఆవిష్కరణ శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. దీనికి ముఖ్యఅతిథులుగా ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్‌అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, తెలంగాణ రాష్ట్ర గ్రంథాయల చైర్మన్ ఆయాచితం శ్రీధర్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్‌లు హాజరుకాగా ..ఆత్మీయ అథిధులుగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు తాటి రమేష్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ జె.రమేష్, కె.విరహాత్ అలీలు హా జరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాగా కనకమ్మ మన వడు పుస్తక పరిచయం సీనియర్ జర్నలిస్టు బుచ్చన్న చేయగా.. అనుభం నుంచి ఆణిముత్యాలు పుస్త క పరిచ యాన్ని కవి యాకుబ్ చేశారు. ఈసందర్భంగా పాత్రికే యుడుగా రాధామల్లన్నగౌడ్ చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో మల్లన్నగౌడ్ కుటుంబ సభ్యులు, బంధువులు ఆత్మీయులు పాల్గొన్నారు.

బిజెపి, ఎంఐఎం అక్రమ అనుబంధం దేశానికి ప్రమాదకరం

తిలక్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న సిపిఐ నేతలు

హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త: తమ స్వార్థ మతతత్వ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య ఘర్షణలు సృష్టిస్తూ బిజెపి, ఎంఐఎంతో కొనసాగిస్తున్న అక్రమ అను బంధం దేశానికి ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపియే తర ఓట్లు విభజించడం ద్వారా బిజెపిని గెలిపించాలనే కచ్చితమైన లక్ష్యంతో ఎంఐఎం చికటీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక ఫాసిస్టు విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపి గద్దె దించాలని కోరుతూ 'బిజెపి హటావో దేశ్ బచావ్' అనే నినాదంతో శనివారం తిలక్‌నగర్, విద్యానగర్, శివరోడ్ తదితర ప్రాంతాలలో సిపిఐ పాదయాత్ర నిర్వహించిం ది. ఈ సందర్భంగా ఇటి నర్సింహాతోపాటు సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, రాష్ట్ర సమితి సభ్యుడు బి.వెంకటేశంతోపాటు సిపిఐ శ్రేణులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఫాసిస్టు భావజాలం దేశ శాంతి, సుస్థిరతకు ముప్పుకలిగిస్తుందన్నారు.

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

మినీ మహానాడులో డిమాండ్ చేసిన టిటిడిపి కాసాని డిమాండ్

మాట్లాడుతున్న టిడిపి పోలిట్‌భ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్‌గౌడ్, ఈచిత్రంలో టిటిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్

గోషామహల్, మే 6 ప్రభాతవార్త: తెలుగు దేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌కు భారత రత్నాఅవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.ఈమేరకు శనివారం జియాగూడ ఎస్‌బిఐ గార్డెన్‌లో దివంగత ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని కార్వాన్ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ బండారి వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో టిడిపి ముఖ్యనాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అంతకు ముందు రాంసింగ్‌పురా నుంచి భారీ ర్యాలీ కొనసాగింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పోలిట్‌భ్యూరోసభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి,ఎం.అరవిందకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి,ఉపాధ్యక్షులు అలీమస్కతీలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,ఎన్‌టిఆర్‌వి గ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి టిడిపి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. తెలంగాణలో ఆకాల వర్షాల కారణంగా రైతులు ఎంతో నష్టపోయారని,వారిని ముఖ్యమం త్రి కెసిఆర్ ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పూర్వ వైభవం కోసం అందరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న ఆగాయిత్యాలపై సమగ్ర విచారణ జరిపి ఫోక్సో చట్టం అమలు,ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై, సమగ్రవిచారణ జరిపించాలన్నా రు. ఎన్‌టిఆర్‌కు భారతరత్నాఅవార్డును ప్రకటించాలని,విభజన చట్టం హా మిలు,పూర్తికాని సాగునీటి ప్రాజెక్టులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.టిడిపి ప్రతినిధులు సాయిబాబా,బంటు వెంకటేశ్వర్‌ముదిరాజ్, కాసాని నరేష్, అనూప్, ఎ.సురేందర్‌సింగ్, కె.నర్సిం గ్‌రావు,పి.లక్ష్మన్ యాదవ్, జయరాంచందర్, శకీలారెడ్డి, గజెంద్రగౌడ్, ఐలయ్యాదవ్,కెడి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పుసులూరి నారాయణస్వామి జీవితం ఆదర్శనీయం

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దత్తాత్రేయ, దిలీప్‌రెడ్డి, ఎండి ఎలియాస్, ఫజుల్లా ఖాన్ తదితరులు

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: వలస కార్మికుల పక్షపాతి దివం గత పుసులూరి నారాయ ణస్వామి జీవితం ఆదర్శ నీయమని హర్యానా గవ ర్నర్ బండారు దత్తాత్రే య అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో నారాయణ స్వామి జీవిత చరిత్ర ఆధారంగా సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఫజుల్లా ఖాన్ రచించిన "ది ఆన్ స్పోకెన్ లీడర్" పుస్తకాన్ని గవర్నర్ దత్తాత్రేయ ,సీనియర్ జర్నలిస్టు దిలీప్‌రెడ్డి, మైగ్రేంట్స్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎండి ఎలియాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ దేశంలో 92శాతం అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని, నారాయణస్వామి నీతి, నిజా యితీ, నిబద్ధతతో పనిచేశారన్నారు, ప్రధానంగా బిడి కార్మికులు, కల్లుగీత, హమాలీ, సెక్స్ వర్కర్లు, గల్ఫ్ వలస కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ మీడియా సలహా సంఘం మాజీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమంలో అబ్రహం, ఎండి సలీం, షోయబ్ ఉల్ రహమాన్ పాల్గొన్నారు.

దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దూకి ఆత్మహత్య

చెరువు నీటిలో లభించని మృతదేహం - గాలింపు చేపట్టిన డిఆర్‌ఎఫ్ బృందాలు

సైబరాబాద్ ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త : దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జీ మీద నుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి చెరువు నీటిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గుర్తు తెలియని వ్యక్తి దుర్గం చెరువులోకి దూకడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, వ్యక్తి మృతదేహం కోసం గాలింపు చేప ట్టారు. కేబుల్ బ్రిడ్జీ సమీపంలో లోతు ఎక్కువగా ఉండడంతో శనివారం మధ్యా హ్నం నుంచి డిఆర్ఎస్ బృందాలు, లేక్‌పోలీసులు గాలింపు చేపట్టినా మృతదేహం లభించలేదు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... శనివారం మధ్యాహ్నం 1.50 గంటలకు మాదాపూర్‌లోని ఐటిసి కోహినూర్ వైపు రహదారి నుంచి ఓ 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జీ మీదకు వచ్చాడు. కేబుల్ బ్రిడ్జీ మీదకు నడుచుకుంటూ వచ్చిన సదరు వ్యక్తి బ్రిడ్జీ మీద తన చెప్పులు, బ్యాగును వదిలిపెట్టి బ్రిడ్జీ మీద నుంచి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం గమనించిన రమేష్, మనోహర్ అనే వ్యక్తులు లేక్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన లేక్ పోలీసులు బోటు సహాయంతో గాలింపు చేపట్టగా వ్యక్తి ఆచూకి లభించలేదు. అనంతరం డిఆర్ఎఫ్ సిబ్బంది, లేక్ పోలీసులు, మాదాపూర్ పోలీసులు కలిసి మృతదేహం కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. కాగా గంటల కొద్ది గాలింపు చేపట్టినా కేబుల్ బ్రిడ్జీ మధ్య భాగం వద్ద లోతు ఎక్కువగా ఉండడంతో మృతదేహం లభించలేదు. కేబుల్ బ్రిడ్జీ మీద వదిలి పెట్టిన బ్యాగును స్వాధీనం చేసుకున్న పోలీసులు బ్యాగు లోపల పరిశీలించగా, ఎటువంటి సామాగ్రి దొరకలేదు. దీంతో పోలీసులు బ్యాగును, చెప్పు లను స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ఆధారంగా చెరువు నీటిలోకి దూకిన వ్యక్తి 35నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉం టుందని అంచనా వేస్తున్నారు. శనివారం రాత్రి వరకు డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్, 10మంది లేక్ పోలీసులు, మాదాపూర్ పోలీసులు బోట్ల సహాయంతో గాలింపు చేప ట్టినా ఫలితం లేకపోయింది. వారాంతం కావడంతో సందర్శకులు కేబుల్ బ్రిడ్జీని భారీ ఎత్తున సందర్శిస్తుంటారు. కాగా శనివారం వ్యక్తి కేబుల్ బ్రిడ్జీ మీద నుంచి చెరువులోకి దూకడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. గుర్తు తెలియని వ్యక్తి కేబుల్ బ్రిడ్జీ మధ్యకు నడుచుకుంటూ వచ్చి బ్రిడ్జీ మీద నుంచి చెరువులోకి దూకడం సందర్శకులే గమనించి లేక్ పోలీసులకు సమాచారం అందించారు. మధ్యాహ్నం నుంచి డిఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టినా మృతదేహం లభించలేదు. మృతదేహం లభించే వరకు గాలింపు కొనసాగిస్తామని డిఆర్ఎఫ్ స్టేషన్ ఫైర్ అధికారి షౌకత్ తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో మృతదేహం లభించకపోయినా, 12నుంచి 16 గంటల సమయం తీసుకొని మృతదేహం చెరువు నీటి మీద తేలియాడుతుందని అన్నారు. మృతదేహం లభిస్తే వ్యక్తి ఆచూకీ తెలిసే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈమేరకు మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా బ్రిడ్జీ మీద నుంచి దూకింది మహిళ అని కొందరు చెప్తుండగా, మృతదేహం దొరికే వరకు వేచి చూడాల్సిన అవసరం ఉందని పోలీసులు తెలిపారు.

దుర్గం చెరువులో గాలింపు చేపట్టిన డిఆర్ఎఫ్ బృందాలు

9న మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా బేగంపేట శ్మశాన వాటిక ప్రారంభం

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట మే 6, ప్రభాతవార్త : ఎన్నో ఏళ్లుగా వాళ్లు చివరి మజిలీలో సరైన వసతులు లేక ఎన్నో అవస్థలు పడ్డారు. చిన్న పాటి వర్షం కురిసిన సమయంలో ఎవరైనా చనిపోతే వారిని శ్మశా నానికి చేర్చాలంటే మోకాటి లోతు బురదలో జారుకుంటూ మోసుకెళ్లాల్సిన దుస్థితి. ఇలాంటి దుస్థితులను బేగంపేటవాసులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసికెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మాధవరం ఆ శ్మశానానికి అవసరమైన స్థలం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి చివరకు ఆ స్థలంలో అద్భుతంగా మహాప్రస్థానా న్ని తలపించేలా శ్మశాన వాటికను సుందరంగా తయారు చేసేలా కృషి చేసారు. గడచిన 9 ఏళ్ల బేగంపేట వాసుల కల ఈ నెల 9 న సాకారం కాబోతుంది. మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు చేతుల మీదుగా ఈ శ్మశాన వాటిక ప్రారంభం కానుండటంతో బేగంపేట వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నాడు రూపు రేఖలు లేని శ్మశాన వాటికను ఎమ్మెల్యే అత్యంత సుందరంగా మహాప్రస్థానం తరహాలో తీర్చిదిద్దడంతో తమ కష్టాలు తొలగిపోయాయని వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన శ్మశాన వాటిక పనులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలో సుందరంగా తీర్చిదిద్దిన గ్రీనరీతో పాటు ముక్తిధామాల నిర్మాణాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పొన్న బోయిన సురేష్‌యాదవ్, టి.శ్రీహరి, అల్లంతోట బాయి నరేష్, సి.సత్యనారాయణ, టోపీ సురేష్, పద్మారెడ్డి బేగంపేట ఇన్స్ పెక్టర్ శ్రీనివాసరావు ఉన్నారు.

బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి : దాసోజు,మర్రి

కంటోన్మెంట్ 5వ వార్డు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న దాసోజు శ్రావణ్ చిత్రంలో మర్రి రాజశేఖర్ రెడ్డి, మన్నె క్రిశాంక్, గజ్జెల నాగేశ్, మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,మే 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, ఆ పథకాలను ప్రజలకు వివరిస్తూ కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి దాసోజు శ్రావణ్ కుమార్ మల్కాజిగిరి, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం కార్యానలోని అనుభవ్ గార్డెన్‌లో నిర్వహించిన 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసగిస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్‌లో గులాబి జెండా ఎగరవేయం ఖాయమన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ పాలన అద్భుతంగా కొనసాగుతుందన్నారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా అవతరించిందన్నారు. కంటోన్మెంట్ బోర్డులో ఓ బిజెపికి చెందిన నామినేటెడ్‌మెంబర్ బ్రోకర్‌గా పనిచేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఆ వ్యక్తికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ సమస్యలపై ఏనాడు పట్టించుకోలేదన్నారు. కంటోన్మెంట్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కూడా పట్టించుకోలేని బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్,జేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హరిక ఆనంద్, మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, నళిని కిరణ్, భాగ్యశ్రీ, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నర్సింహ్మ, ముప్పిడి మధుకర్,శారధ, పి.కిరణ్ కుమార్, పెంట శ్రీహరి, రేపాల వెంకటేశ్వర్లు, చొల్లేటి రమేశ్ పాల్గొన్నారు.

గైర్హాజరైన దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు.. కంటోన్మెంట్ 5వ వార్డులో నివాసం ఉంటున్న దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత, మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కాలేదు. ఈ సమావేశానికి సమాచారం అందలేని వారి అనుచరులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్

అధికారులతో పర్యటిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్‌లోని స్ట్రీట్ నెంబర్లు 9, 10, 11లలో కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ శనివారం జీహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఇతర శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలను అడిగి అన్ని సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ నెంబరు 9లో మట్టికుప్పలు నెలల క్రితం వేసినవి అక్కడే ఉన్నాయని వాటిని ఉన్నతాధికారులకు చూపిస్తామని గతంలో మహాలక్ష్మీరామన్‌గౌడ్ సవాల్ విసిరారు. కాగా నేడు ఆమెతోపాటు వచ్చిన అధికారులకు మట్టి కుప్పలను చూపించడం జరిగింది. ప్రజా సమ్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారించాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని ఆమె స్పష్టం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి నోడల్ అధికారి పేరు రాజు, జలమండలి మేనేజర్ మహేందర్‌రెడ్డి, ఎఇ సబిత, సతీష్, నాయక్, పూజ, శివా తదితర అధికారులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు జి.రామన్‌గౌగ్, నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, సత్యనారాయణ, లాల్, మల్లేష్, జాకి, కొండయ్య, సందీప్, ప్రవీణ్, వేణుగోపాల్‌యాదవ్, పద్మజా, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 10న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

పోలీస్ అధికారులతో చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దుర్గాప్రసాద్

నాంపల్లి, మే 6 ప్రభాతవార్త : నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ సూచనల మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్-మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.ప్రేమవతి ఆదేశాల మేరకు జూన్ 10వ తేదీన జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సూచిస్తూ పోలీసు అధికారులతో నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణలో చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దుర్గాప్రసాద్, మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైస్వాల్‌లు సమావేశం ఏర్పాటు చేశారు. వేగవంతంగా రాజీకి ఆమోదయోగ్యమైన కేసులు జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకొనేందుకు తగిన కృషిచేయాలని, ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశానికి స్థానిక పోలీసు స్టేషన్ అధికారులూ హాజరయ్యారు.

బహుముఖీన ప్రతిభావంతుడు మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి

ఆచార్య రవ్వాశ్రీహరి చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, గౌరీశంకర్, వసుంధరారెడ్డి తదితర అతిథులు

నాంపల్లి, మే 6 ప్రభాతవార్త : కడు పేదరికాన్ని అధిగమించి పట్టుదల, స్వయంకృషి, కఠోరశ్రమతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన బహుముఖీన ప్రతిభావంతుడు ఆచార్య రవ్వా శ్రీహరి శనివారం ఉదయం బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో తెలంగాణ సారస్వత పరిషత్తు ఏర్పాటు చేసిన ఇటీవల కన్నుమూసిన మహామహోపాధ్యాయ, ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య రవ్వా శ్రీహరి సంస్మరణ సభకు విచ్చేసిన వక్తలు అన్నారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు సాహితీవేత్తలు పాల్గొని శ్రీహరి చిత్రపటానికి పుష్పాంజలి తో ఘన నివాళులర్పించి, రెండు నిముషాలు మౌనంపాటించి ప్రసంగించారు. శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో సంస్కృత, తెలుగు భాషా సాహిత్యాలలో బోధన, పరిశోధన చేయడమేకాక నిఘంటు నిర్మాణం, వ్యాకరణం వంటి అంశాల్లో విశేషమైన ప్రజ్ఞాపాటవాలతో ఎన్నో సాహిత్యక్షేత్రాల్లో బహుముఖ ప్రతిభను కనబరిచారని, ఆయన చిరస్మరణీయుడని కొనియాడారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జూరు చెన్నయ్య 1983 నుండి ఆయన సారస్వత పరిషత్తుకు గాఢమైన అనుబంధ ముందని, కార్యవర్గ సభ్యుడుగా, పరీక్షా కార్యదర్శిగా, దశాబ్దకాలం ప్రధాన కార్యదర్శిగా, ట్రస్టు సభ్యుడుగా అనితర సేవలందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో డా. సి.వసుందరారెడ్డి, రవ్వాశ్రీహరి పెద్దకుమారుడు రమేష్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా సొంత నిధులతో నాలాకు రిటర్నింగ్ వాల్ నిర్మిస్తా

బిఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్

వార్డు2 ఇందిరమ్మ నగర్‌లో పర్యటిస్తున్న బిఆర్ఎస్‌నాయకులు శ్రీగణేష్

బేగంపేట మే 6,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రసూల్‌పురా ఇందిరమ్మ నగర్ వార్డు2లో శనివారం బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యపై ఆయన స్పందించారు. వర్షాకాలంలో నాలా నీరు ఇళ్లలోకి రాకుండా తన సొంత నిధులతో నాలాకు రిటర్నింగ్ వాల్ నిర్మిస్తానని శ్రీగణేష్ ప్రజలకు హామీ ఇచ్చారు.అలాగే రోడు ్లనీటి సమస్యలపై కూడా ఆయన స్పందించారు.ఈ సమస్యలను తాను బోర్డు అధికారుల దృష్టికి తీసికెళతానని,వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. డ్రైనేజీ సమస్యను దశల వారీగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్, జయమ్మ,నరసయ్య,రాము,సుజాత పాల్గొన్నారు.

నిరంకుశ పాలనను కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం

సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమోహన్ గౌడ్

కరపత్రాలతో వివరిస్తున్న సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమోహన్ గౌడ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, మే 6 ప్రభాతవార్త : ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని ఇలాం టి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓట్లేసి కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.చంద్రమోహన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలును విస్మరించిన మోది ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరుతూ బిజెపి కో హటావో దేశ్‌కో బచావో అనే నినాదం తో సిపిఐ పిలుపులో భాగంగా శనివార గౌలిపురా డివిజన్‌లో పలు ప్రాంతాల్లో నాయ కులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించి కరపత్రాలను పంచుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, కృష్ణ గౌడ్, ప్రభాకర్, దేవేందర్, భవానీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్ ప్రాంతంలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి,మే 6 ప్రభాతవార్త : కాటేదన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరకు గంగ్రోతి విద్యుత్ ఫీడర్,కాటేదన్ విద్యుత్ ఫీడర్ల పరిధుల లోని పారిశ్రామికవాడ,సాయిబాబానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఎఇ సంజీవయ్య తెలిపారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, మే 6 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ మహేశ్వరి, రాఘవేంద్ర ఫీడర్ల పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ ఉండదు. అదే విధంగా 11కేవీ షాపూర్‌నగర్, సుభాష్‌నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ ఉండదని, కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కొంతం దీపిక

మోండాలో డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,మే 6 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పెండిగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం డివిజన్‌లోని చాపల బావి,రెజిమెంటల్ బజార్, రాజేశ్వరీ థియేటర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చాపల బావి ప్రాంతాల్లో నాలాలు డిసెల్టింగ్ జరిపి వరదనీరు సాఫీగా పోయేందుకు తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసి ఇంజనీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్ కుమార్, ఇంజనీర్ రవిందర్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసం సిఎం కృషి

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గోల్నాక క్యాంప్ కార్యాలయంలో 2,46,000 రూపాయల చెక్కులను పంపి ణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నుంచి విడుదలైన నిధులను ఆరుగురి కి పంపిణి చేయడం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ పేద ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఎవరికి ఆపద వచ్చినా సిఎం ముందు నిలబడి అండగా ఉంటున్నారని చెప్పారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు

యూసుఫ్‌గూడ, మే 6, ప్రభాతవార్త : బోరబండ స్వరాజ్ నగర్‌లో హరిహర క్షేత్ర దేవస్థానం శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం వైశాఖ బహుళ పాడ్యమి సందర్భంగా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే స్వామి వారికి సుప్రభాత సేవ, మంగళశాసనం, సుదర్శన హోమం, మహాపూర్ణాహుతి, స్వామివారికి అభిషేకం, చక్రస్నానం, విష్ణుసహస్ర నామ పారాయణం, శ్రీపుష్ప యాగం, ద్వాదశారాధనం, ధ్వజారోహనం, ఏకాంతసే వలు, పండిత సన్మానం, తదితర పూజా కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా బ్రహ్మోత్సవాలను మూడురోజుల పాటు కనుల పండుగగా నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన కార్యదర్శి కల్వల సత్య నారాయణరావు పేర్కొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయ ఉచిత శిక్షణా శిబిరం

నాంపల్లి, మే 6 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖ, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 21 వరకు రంగస్థల కళలపై ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో విశ్వవిద్యాలయ రంగస్థల కళలశాఖ ప్రస్తుత ఎంఏఏ విద్యార్థులతోపాటు రంగస్థల కళలపట్ల ఔత్సాహికులైన 20మందికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనదలచిన వారు ఈ నెల 10వ తేదీలోగా శాఖాధిపతి, రంగస్థల కళలశాఖ, తెలుగు విశ్వవిద్యాలయం కార్యాలయం లో తమ పేరు నమోదు చేసుకోవలసి ఉంటుందని, రంగస్థల రంగంలో జాతీయస్థాయిలో నిష్ణాతులైన సాంకేతిక నిపుణులచే ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, ఔత్సాహికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

9 నుంచి12 వరకు బిజెపి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ ఎస్పీమోర్చ బిజెపి ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా

బేగంబజార్, మే 6ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదినుంచి 12వ తేది వరకు ఖేలో బ,ా ్ర త్, జీతోభాగ్యనగర్ అనే నినాదంతో వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ క్రీడా పోటీల కన్వీనర్, జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్ గొంటి శంకర్‌యాదవ్ తెలిపారు.శనివారం విక్టరీప్లేగ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బిజెపి దళితమోర్చ ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ బిస్వా,జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు రవీందర్‌రెడ్డి,హైదరాబాద్ పార్లమెంట్ కార్యదర్శి అల్వార్‌ఇంద్రసేనారెడ్డి,కార్పొరేటర్ శశికళ కృష్ణతో కలిసి ఆయన మాట్లాడుతూ జాతీయ బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు యువక్రీడాకారులను వెలికి తీసేందుకుగాను హైదరాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం పరిధిలో ఐదుచోట్ల క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఈ పోటీలను ఈనెల 9వ తేదిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మన్,తెలంగాణ బిజెపి అధ్యక్షులు బండిసంజయ్,మాజీకేంద్రమంత్రి హన్స్‌న్‌రాజ్‌అహిర్‌ల తోపాటు జాతీయ క్రీడాకారులు విచ్చేసి విక్టరీప్లే గ్రౌండ్స్‌లో ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు.కబడ్డీ,క్రికెట్,వాలీబాల్,అథ్లెటిక్స్,కోకో పోటీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈసమావేశంలో బిజెపి గొల్కొండజిల్లా యువజన అధ్యక్షులు నితిననంద్‌కర్,మహేష్,అబ్దుల్‌సలాం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం

రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్ కలిసినప్పటి చిత్రం

చార్మినార్, మే 6 ప్రభాతవార్త : మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అనా న్నారు.రాష్ట్ర మైనార్ీస్ కమిషన్ చైర్మన్‌గా తారీఖ్ అన్సారీ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం పుస్తె శ్రీ కాంత్ కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పుస్తె శ్రీకాంత్ మాట్లాడుతూ షాదీ ముబారక్‌తో పాటు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందని తెలిపారు.సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పవన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

దైవిక చింతన పెంచడానికి బైబిల్ తరగతులు

చిక్కడపల్లి, మే 6 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక చైతన్యానికి దైవిక చింతన పెంచడానికి బైబిల్ తరగతులు విద్యార్థులకు ఎంతగానో దోహదపడ్డాయని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హెబ్రోన్ చర్చ్ సొసైటీ చైర్మన్ జోసెఫ్ పి.కురియన్, ప్రధాన కార్యదర్శి ఆర్.పీటరాచారి అన్నారు. గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చ్‌లో 12 రోజుల పాటు నిర్వహించిన బైబిల్ తరగతులు శనివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జోసెఫ్ పి.కురియన్, ఆర్.పీటరాచారి మాట్లాడుతూ ఈ బైబిల్ శిక్షణ తరగతుల్లో కేజీ నుంచి పీజీ చదువుతున్న విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారని వివరించారు. ఏసుప్రభు బోధనలు మానసిక వికాసానికి చిన్నారులకు, యువతకు ఈ తరగతుల్లో వివరించడం జరిగిందన్నారు. అనంతరం సువార్త ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో దాదాపు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రైస్తవ యువతీ యువకులు పాల్గొన్నారు. తరగతులు విజయవంతానికి సహకరించిన బిఆర్ఎస్‌ప్రభుత్వానికి, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

చింతచెట్టు నుంచి అలిజాపూర్ వరకు 80ఫీట్ల రోడ్డు విస్తరణ

మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్ కుమార్

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సమావేవమైన అధికారులు, అలిజాపూర్ కాలనీ వాసులు

నార్సింగి, మే 6 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చింతచెట్టు నుంచి అలిజాపూర్ కాలనీ వరకున్న రోడ్డును 80ఫీట్ల విస్తరణ చేపడుతున్నట్లు కమిషనర్ ఫల్గుణ్ కుమార్ తెలిపారు. శనివారం ఈ విషయంపైనే అలిజాపూర్ రోడ్డు పక్కనే ఉన్న ప్రజలతో సిపిఓ/హెచ్ఎండిఏ రవీంద ర్‌రెడ్డి, డిఇఇ/హెచ్ఆర్‌డిసి ఎల్ పి.రాజా రాం తదితరులు చర్చలు జరిపి, అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్థానికుల అనుమానాలను అధికారులు నివృత్తి చేశారు. సరైన సమాచారంను వివరించారు. దీంతో స్థానికులంతా కలిసి 80ఫీట్ల రోడ్డు విస్తరణకు మేమంతా సహకరిస్తామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్న అధికారగణం కూడా 80.ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రణాలికలు రూపొందించే పనిలో పడ్డారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అడ్డుకుంటే సహించేది లేదు

హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు అమలు జరుగుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు అడ్డుకుంటే మొత్తం రిజర్వేషన్‌ల వ్యవస్థనే రద్దు చేయాలని ఉద్యమిస్తామని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఆరు కోట్ల మందికిపైగా ఉన్న అగ్రవర్ణ పేదల కోసం విద్యా, ఉద్యోగ రంగాలలో కేంద్రం కల్పించిన పది శాతం రిజర్వేషన్‌లను అడ్డుకునేందుకు భారీగా కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. సామాజిక వివక్షతతోపాటు ఆర్థిక వివక్ష కోనసాగుతున్న నేపథ్యంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు అమలులోకి వచ్చాయని ఈ రిజర్వేషన్‌లను అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కుట్ర పన్నాయన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను పున:సమీక్షించాలని కోరుతూ వాజ్యాలు దాఖలు చేయడం విచారకరమన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఐదుగురు సభ్యులగల ధర్మాసనం

బీరప్ప గుడి వద్ద పార్కింగ్ చేస్తున్న వాహనాలపై చలాన్లు విధించకండి

నగర సిపిని కలిసి విజ్ఞప్తి చేసిన ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్

బేగంపేట మే 6,ప్రభాతవార్త : పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతం రసూల్‌పురా అన్నా నగర్ బీరప్ప గుడి వద్ద రోడ్డులో పార్కింగ్ చేస్తున్న వాహనాలకు పోలీసులు చలాన్లు విధిస్తున్నారని, ఇది పేద, మధ్యతరగతి వారికి ఎంతో భారంగా మారిందని, ఈ సమస్యను మానవతా దృక్పథంతో ఆలోచించి ఛలాన్లు విధించకుండా చూడాలని కోరుతూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్‌ను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్ శనివారం కలిసి విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా నివసించే పేదలు ఉపాధికోసం ఆటోలు, కార్లు కిరాయికి తిప్పుకుంటూ ఉపాధి పొందుతున్నారని, బీరప్ప గుడి వద్ద పార్కింగ్ చేస్తున్న వాహనాలపై పోలీసులు ఛలాన్లు విధించడంతో వారికి వచ్చే సంపాదన అంతా జరిమానాలు చెల్లించేందుకే సరిపోతుందని, దీంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని క్రిషాంక్ సీపీ ఆనంద్‌కు వివరించారు. తాను పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చూస్తానని సిపి హామీ ఇచ్చినట్లు క్రిషాంక్ తెలిపారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షులు మొగ్గ అనీల్ కుమార్

మహాధర్నాలో పాల్గొన్న రజక సంఘం నాయకులు

ధర్నాచౌక్, మే 6, ప్రభాతవార్త: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షులు మొగ్గ అనీల్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో ఏబీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రజక కార్పోరేషన్ ఏర్పాటుచేసి, రజకులకు రజక బందు కింద పదిలక్షలు అందచేయాలని కోరారు. జనగామ జిల్లాకు రజక ఐలమ్మ పేరును పెట్టాలని, ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏ.గణేష్‌రజక, తెలంగాణ కోశాధికారి మహేష్ రజక, తెలంగాణ రాష్ట్రకార్యదర్శి సతీష్‌కుమార్‌రజక, రజక మీడియా అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు మహేష్‌రజక, ధర్మేందర్, జీ.కే.రమేష్‌రజక, ఏ.తిరుపతి రజక పాల్గొన్నారు.

ఉమ్మడి దేవాలయం ఊరేగింపు కమిటి ఉపాధ్యక్షులుగా క్రాంతి కుమార్

దేవాలయం కమిటి ప్రతినిధులు

చార్మినార్, మే 6 ప్రభాతవార్త : పాతనగర బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ఉపాధ్యక్షులుగా పాతబస్తీకి చెందిన ఎస్.పి.క్రాంతికుమార్ రెండవ సారి ఎన్నికయ్యారు.ప్రస్తుతం క్రాంతి కుమార్ శ్రీ అక్కన్న మాదన్న మహాంకాళి ఆలయ కమిటి కార్యనిరా ్వహక కార ్యదర్శిగా సేవలు అందిస్తున్నారు.గత సంవత్సరం ఎస్‌పి క్రాంతి కుమార్ ఉమ్మడి దేవాలయం ఊరేగింపు కమిటి ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు.కాగా పాతనగర బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులైన క్రాంతికుమార్‌ను పలువురు అభినందించారు.

డిగ్రీపట్టా విద్యార్థులకు జీవితసాఫల్య పురస్కార విలువ

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య ఎం.విజ్జులత

రవీంద్రభారతి, మే 6 ప్రభాతవార్త : విద్యార్థి దశలో నిష్ట లక్ష్యంతో ఎంత కష్టపడి చదివితే విద్యార్థులు అంత అత్యున్నత స్థాయికి చేరుకొంటారని, అందుకు నానాటికీ అభివృద్ధి చెందుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికిపుచ్చుకొంటూ అన్నిరంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలని సూచిస్తూ కాన్వొకేషన్ వేడుకలు విద్యార్థులకు ఆరంభ దశనే నని, అంతం కాకూడదని, ఇక్కడ నుండే తమ తుదిలక్ష్యాన్ని ఎంచుకోవాలని, సాధించడంలో, ఏపని చేయాలన్నా సహనం చాలా అవసరమని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా సహనంతో ముందుకెళితే విజయం తప్పక వరిస్తుందని, డిగ్రీపట్టా పొందడమనేది జీవితసాఫల్య పురస్కార విలువతో సమానమన్న తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య ఎం.విజ్జులత ముఖ్యంగా యువత ఎలాంటి ఒత్తిడిలకు లోనుకావద్దని, సోషల్ మీడియాకు సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. విజ్జులత శనివారం ఉదయం రవీంద్రభార తిలోని జరిగిన అన్నీబిసెంట్ మహిళా కళాశాల కాన్వొకేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ మహిళా విశ్వ విద్యా లయం ఉపాధ్యక్షురాలు ఆచార్య ఎం.విజ్జులత గౌరవ అతిథులు పద్మశ్రీ శాంతాసిన్హా, ఆచార్య సూర్యధనుం జయ్, పూర్వ ప్రిన్సి పాల్ రీనారెడ్డి తదితరులతో కలిసి డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థినులను సత్కరించి, అభినందించి పట్టాలను ప్రదానం చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే సహించేది లేదు : సిఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్,మే 6 ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా సహించేది లేదని కంటోన్మెంట్ బోర్డు ఛీఫ్ ఇంజనీర్లు గోపాల కృష్ణదాస్, బాలకృష్ణలు హెచ్చరించారు. 4వ వార్డు సామ్రాట్ కాలనీలో ఓ భవన నిర్మాణ దారుడు నిబంధనలకు విరుద్ధంగా ఓ ఫ్లోర్‌ను అదనంగా వేశాడు. స్థానికులు ఈ చావని ద్వారా సిఈఓ మధుకర్ నాయక్‌కు ఫిర్యాదుచేశారు. ఎసిఈఓఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు దినేశ్, జిష్ణుతదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మాయావతి రాష్ట్రానికి వచ్చారు : వెంకటేష్ చౌహాన్

మాట్లాడుతున్న వెంకటేష్ చౌహాన్ తదితరులు

తార్నాక, మే 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బరోసాని చ్చేందుకు బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నగరానికి వస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంక టేష్ చౌహాన్ పేర్కొన్నా రు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆది వారం సరూర్‌నగర్ స్టేడియంలో బీఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ భరోసా సభకు మాయా వతి హాజరుకానున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు టీఆర్ఎస్ పాలనలో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేండ్ల తరువాత విడుదలైన నోటిఫికేషన్‌లో పేపర్ లీకేజీ జరిగిందని దీంతో ఎంతో మంది నిరాశచెందుతున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీ పేరుతో ఎంతో మంది అధికా రులు, రాజకీయనాయకులు లక్షలు దండుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దగాపడ్డ నిరుద్యోగులు, పేదలకు భరోసా ఇవ్వడానికి మాయావతి వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్, అధికార ప్రతినిధి అరుణ పాల్గొన్నారు.

షాపుల నిర్మాణం కొరకు విరాళం : మంత్రి తలసాని

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు విరాళాన్ని అందజేస్తున్న భక్తులు

సంజీవరెడ్డి నగర్, మే 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం దక్షిణం వైపు పూజా సామాగ్రి షాపుల నిర్మాణం కోసం ఒక లక్ష నూట పదహారు రూపాయలను ఈవో అన్నపూర్ణకు శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పూర్వ పాలక మండల సభ్యులు, వాసవి క్లబ్ అమీర్‌పేట వ్యవస్థాపక అధ్యక్షులు, అధ్యక్షులు హెచ్.ఎం.డి.ఏ టెన్స్ అసోసియేషన్ అమీర్‌పేట్, సింగారపు శ్రీనివాస్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు ముత్యాల హనుమంతరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, ఉమానాథ్ గౌడ్, కూతురు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎసిపి శంకర్ రాజు

సంజీవరెడ్డి నగర్, మే 6, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టగలమని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసిపి శంకర్ రాజు సూచించారు. శనివారం ఎస్సార్‌నగర్ పోలీసుల సహకారంతో ఏవీఎస్ వెల్నెస్ ఆసుపత్రిలో ట్రాఫిక్ అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన శంకర్ రాజు రోడ్డు ప్రమాదాలకు కారణాలు, వాహనదారులు, పాదాచారులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో రోజు నగర వ్యాప్తంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. అయా ప్రమాదాలలో కొందరు మరణించడం చాలా మంది గాయాలపాలు అవుతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని స్థానిక పోలీసులు సహకారంతో వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిగ్నల్స్ ప్రాముఖ్యత, వాహనదారులు ఎలా వ్యవహరించాలి, పాదాచారులు జీబ్రా క్రాసింగ్‌ల వద్దే రోడ్డు దాటాలని వీటి ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ ట్రాఫిక్ సిఐ నురేష్, సబ్ ఇన్స్‌పెక్టర్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ చర్మ సౌందర్యంపై దృష్టి

సినీనటి శోభిత ధూళిపాళ్ల

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శోభితా దూళిపాళ్ల, డాక్టర్ జైశ్రీ శరద్, మిహికా దగ్గుబాటి

హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త: గతంలో సినీగ్లామర్ రంగంలో ఉన్న వారు మాత్రమే స్కిన్‌కేర్‌పై ఎక్కువ శ్రద్ద పెట్టేవారని కానీ ప్రస్తుతం ఆడ, మగ అని తేడా లేకుండా చర్మ సౌందర్యంపై పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సినీనటి శోభితా దూళిపాళ్ల అన్నారు. ఈమేరకు శనివారం జూబ్లీహిల్స్‌లో బాలీవుడ్,టాలీవుడ్ సెలబ్రిటీ స్కిన్‌కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ జై శ్రీ శరద్ రచించిన " ది స్కిన్ కేర్ ఆన్సర్ బుక్ "ను సినిహీరో రాణా దగ్గుబాటి సతీమణి మమికా దగ్గుబాటితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సినీతారలు మాత్రమే కాదని యువత సోషల్ మీడియాలో ఎన్నో వేదికల్లో ఉంటున్నారని ప్రతిఒక్కరూ అందానికి సంబంధించి రకరకాల విషయాలపై సెర్చ్ చేస్తుంటారని అన్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విటర్ వేదికల్లో అందంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ద తీసుకుంటున్నారని ఇందులో భాగంగా స్కిన్‌కేర్‌పై ఎక్కువగా శ్రద్ద కనబరుస్తున్నారని అన్నారు. పుస్తక రచయిత డాక్టర్ జైశ్రీ శరద్ మాట్లాడుతూ బయట ఎంతోమంది రకరకాల విషయాలను చెప్పి తికమక పెడుతుంటారని తాను రాసిన ఈపుస్తకం ఎంతో మంది ప్రశ్నలకు సరైన సమాధానం చెబుతుందని అన్నారు.

రోడ్డు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మే 6 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ నుంచి సబర్మతి నగర్‌కు వెళ్ళేదారిలో కుంగిన ప్రాంతాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ శనివారం సందర్శించి పరిశీలించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుంగిపోయి గుంతలు పడి ప్రమాదకరంగా మారిన ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో సూచించారు. సిఆర్ఎంపి కాంట్రాక్ట్ చేపట్టిన రోడ్డు నిర్మాణం జరిపి కనీసం 5 నెలలు గడవక ముందే కాంట్రాక్టర్ అసమర్థత, నాణ్యత లోపం వల్లే రోడ్డుపై గుంతలు పడి దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం : లాస్య నందిత

5వ వార్డు గాంధీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న లాస్య నందిత తదితరులు

కంటోన్మెంట్, మే 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజక వర్గంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారి సమస్యల పరిష్కారానికి తాము అండగా ఉంటామని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, మాజీ కార్పొరేటర్ లాస్య నందిత తెలిపారు. 4వ వార్డు గాంధీ నగర్‌కు చెందిన రాజు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లాస్య శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బ్లెడ్ క్యాన్‌సర్‌తో బాధపడుతున్న రాజేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు పనస సంతోష్, బస్తీ అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి వివోఏల డిమాండ్లు పరిష్కరించకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తాం

బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

ఐకెపి వివోఏలతో కలిసి గన్‌పార్క్‌కు వద్ద నిరసన తెలుపుతున్న రాచాల యుగేందర్ గౌడ్

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: ఐకెపి వివోఏల డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే వివోఏలతో కలిసి ప్రగతిభవన్ ముట్టడిస్తామని బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద వివోఏలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివోఏ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని గత 30రోజులుగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. 20ఏళ్లుగా పని చేస్తున్న వీరికి నెలకు కేవలం 3,900 రూ జీతం ఇస్తూ 30రకాల పనులను చేయిస్తూ తీవ్ర శ్రమ దోపిడికి పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో మంత్రులకు ,ఎమ్మెల్యేలకు ,ఇతర ఉద్యోగులకు జీతాలు పెంచిన ప్రభుత్వానికి వీరికి జీతాలు పెంచడానికి మాత్రం మనసు రావడంలేదన్నారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26000 చెల్లించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించి 10లక్షల ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను వివోఏలపై పెట్టిన ప్రభుత్వానికి వీరి సమస్యలు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కట్టిన పన్నులతో ప్రగతిభవన్, సూతన సచివాలయం గొప్పగా నిర్మించినప్పటికీ సామాన్యులకు మాత్రం వాటిలో ప్రవేశం లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలపై అధికారులను సైతం కలవనీయకుండా పోలీసులతో అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ కెసిఆర్, కెటిఆర్‌లకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిసి పొలిటికల్ చేఏసీ నాయకులు శేఖర్‌గౌడ్, స్వామి నాయుడు, ఐకెపి వివోఏల సంఘం నాయకులు శాంతయ్య, రమేష్ ,సరసింహా, అలివేలు, స్వప్న , జయమ్మ, మంజుల బాలరాజు, నరేస్,చంద్రాయుడు, చిన్నంబావి నర్సింహా, బాలస్వామి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగునాట అవధానవిద్య పునర్ వికసించాలి

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

ఉచిత అవధాన శిక్షణా శిబిరం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, దత్తాత్రేయశర్మ, భానుప్రకాష్ తదితరులు

రవీంద్రభారతి, మే 6 ప్రభాతవార్త : తరతరాల తెలుగుజాతి సొత్తయిన అవధాన వారసత్వ సంపదను పదిలంగా కాపాడుకొంటూ అవధాన విద్యను భావితరాలకు అందించేందుకు అవధాన విద్యా, రక్షణ, శిక్షణ, ప్రచార ప్రాభవోద్దీపన ప్రధానలక్ష్యంగా స్వతంత్ర, స్వయం ప్రతిపత్తి కలిగిన స్వచ్ఛంద సేవాసంస్థ అవధాన విద్యావికాస పరిషత్ ఆధ్వర్యంలో పద్మారావునగర్‌లోని శ్రీశివానంద ఆశ్రయంలో ఈ నెల 8 నుండి 14వ తేదీవరకు వారంరోజులపాటు పూర్తి ఉచిత వసతి, భోజన సదుపాయాలతో ఔత్సాహికులకు అవధాన శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వనున్నట్లు, తెలుగునాట అవధానవిద్య పునర్ వికసించాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. శనివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అవధాన విద్యావికాస పరిషత్, భాగ్య నగరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మరుమాముల దత్తాత్రేయశర్మ, అవుసుల భానుప్రకాష్ తదితరులతో కలిసి ఉచిత అవధాన శిక్షణా శిబిరం ఆహ్వానపత్రికను ఆవిష్కరించి ప్రసంగిస్తూ అన్నారు. మనదైన అవధాన విద్య తెలుగునాట 1995 నుండి దశాబ్దకాలంపాటు ఎంతగానో వికసించిందని, 2005 తర్వాత ఆదరణ తగ్గిందని, అయితే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో శతవధానాన్ని నిర్వహించడం, ఆదరాభిమానం పొందడం జరిగిందని, కారణం యువత ఈ విద్యపట్ల శ్రద్ధవహించక పోవడమేనని ఆవేదన వ్యక్తపరుస్తూ, అవధాన విద్య ఆ అమ్మవారి అనుగ్రహంతోనే ప్రాప్తిస్తుందని, తెలుగునాట మహాసహస్రావధానులు, పంచసహస్ర అవధానులు, శతావధానులు, సంస్కృతాంధ్ర అష్టావధానులు, నిముషానికి ఒక పద్యం చొప్పున ఆలపించే పాతికమందికిపైగా అవధానులుగా ప్రకాశించడం మన యావత్‌జాతి అదృష్టమని రమణాచారి అన్నారు. విదేశాల్లో పాశ్చాత్య సంస్కృతిలో ఉన్న మన ప్రాచ్య సంస్కృతిని నిలబెడుతూ యువకులు సాహిత్, హర్షలు ఉన్నత ఉద్యోగాల్లోనున్నా ఇప్పటికే 11కుపైగా అవధానాలు విజయవంతంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ ఉచిత శిక్షణా శిబిరంలో మొత్తం 24మంది అవధాన కవిపండితులు ఆచార్యులుగా పాల్గొంటున్నట్లు ఎం.దత్తాత్రేయశర్మ వివరించారు. ఉభయ తెలుగురాష్ట్రాల కు చెందిన ఔత్సాహికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. 8న డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురుసహస్రావధాని కడిమెళ్ళ వరప్రసాద్, విశిష్ట అతిథులుగా శ్రీరంగాచార్య, డా. ధూళిపాళ మహాదేవమణి, డా. పి.శ్యామలా నందప్రసాద్, ఎ.మురళి, బులుసు అపర్ణ పాల్గొంటారని తెలిపారు.

జనహిత సేవా ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరానికి స్పందన

రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య బృందం

తార్నాక, మే 6 ప్రభాతవార్త: కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబులిటిలో భాగంగా కోహన్స్ లైఫ్‌సైన్సెస్, జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో తార్నాక డివిజన్ లోని మాణికేశ్వరీ నగర్ బస్తీలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బస్తీలోని ఏడుగుళ్ల ప్రాంగణంలో ఉన్న కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది. మల్లారెడ్డి, నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు సేవందించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సాదారణ సేవలతో పాటు గైనికాలజీ, పిడియాట్రిక్, ఆర్థోపెడిక్స్ డాక్టర్లు సుమారు 500 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆదేవిదంగా ఆర్‌బీసీ, పెజీ, పీపీ, ఫిజియోథెరపీ, ఈసీజీ సేవలను కూడా అందించారు. ఈ సందర్భంగా జనహిత సేవా ట్రస్టీ నర్సింహ్మామూర్తి మాట్లాడుతూ సమాజ హితం కోసం తమ ట్రస్ట్ వివిద రకాలుగా సేవలందిస్తున్నామని చెప్పారు. జనహిత ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రిలో గత 6 సంవత్సరాలుగా నిర్విరామంగా అన్నప్రసాద పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందకుమార్, సభ్యులు వెంకట్, వసుమతి, కోహన్స్ లైఫ్ సైన్సెస్ వైస్ ప్రసిడెంట్ రవికుమార్‌తో పాటు బిజేపి నాయకులు వీరన్న, యాదయ్య, నరసింహ్మా, చరణ్, సాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

మతం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బంపర్ ఆఫర్ ఇచ్చిన బిఆర్ఎస్ నేత గడ్డం

రాజాసింగ్ వ్యతిరేకంగా 11లక్షల చెక్కుతో ర్యాలీ నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్,మే6ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.రాజాసింగ్ 9 సంవత్సరాల కాలంలో ఏ ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన తనవంతుగా 11లక్షల రూపాయల నగదును ఇస్తానని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్‌ఫౌండేషన్ చైర్మన్ గడ్డంశ్రీనివాస్‌యాదవ్ రాజాసింగ్‌కు సవాలు విసిరారు. శనివారం అబిడ్స్‌లోని జిపిఓ కార్యాలయం ఎదురుగా 11లక్షల చెక్కు పోస్టర్ కార్డుతో విన్నూతంగా నిరసనకు దిగి ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గం నుంచి బిజెపి శాసనసభ్యులుగా రాజాసింగ్‌ను ప్రజలు ఎంతో నమ్మకంతో రెండుసార్లు గెలిపిస్తే కేవలం మతం పేరు అడ్డంపెట్టుకుని, అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడంతో రాజాసింగ్ పూర్తిగా విఫలం చెందినట్లు ఆయన అన్నారు.రాజాసింగ్ డబ్బుల కోసం ఏమైనా చేస్తాడని దుయ్యబట్టారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజాసింగ్‌ను ఓడించేందుకుగాను ప్రజలు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బి.సతీష్‌గౌడ్,మేఘ్యానాయక్,శ్రీమాన్,రవి తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ లైట్స్ ఫౌండేషన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, మే 6, ప్రభాతవార్త : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు సనత్ నగర్ డివిజన్‌లోని భగత్‌సింగ్ పార్క్‌లో ఇంకా 10 పార్కులలో 9.88లక్షల ఖర్చుతో హైమాస్ లైట్స్ ఫౌండేషన్ పనులను ప్రారంభించిన సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి సాయంత్రం వేళలో పాదాచారులు పార్కులో లైట్లు లేనందువలన తిరగటం వీలు లేనందున అక్కడ ఉన్న సమస్యను స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ పార్కు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్యలను విన్న ంత్రి వెంటనే స్పందించి ఏఏ పార్కుల్లో ఎక్కడ లైట్స్‌లేవో అన్ని చోట్ల లైట్స్ వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ కిరణ్మయి, డివిజన్ అధ్యక్షులు కోలన్ బాల్‌రెడ్డి, అమ్ములు వరప్రసాద్, విష్ణు, నందకిషోర్‌రెడ్డి, శరత్‌బాబు, వెంకటాద్రి, భూషణ్, పురుషోత్తం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకుంటున్నారు

చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

కామాటిపురలోని వారిస్ గుల్షన్ పీలి దర్గాలో జరిగిన ఉత్సవాలలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,ముస్లిం మత ప్రముఖులు

యాకుత్‌పుర, మే 6 ప్రభాతవార్త : ప్రజలు కల

జీఓ నెంబర్ 118 సమస్య త్వరలో పరిష్కారం : ఎమ్మెల్యే

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 6 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధ్యక్షతన జీఓ నెంబర్ 118కు సంబంధించి ల్యాండ్ రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ ప్రిన్సిపల్‌సెక్రటరీ నవీన్‌మిట్టల్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాహుల్ బొజ్జాతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వెరిఫికేషన్ ఐనవారికి కన్వీయాన్స్ డీడ్ ఇచ్చే ప్రక్రియ 10 నుంచి 15 రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. కన్వీయాన్స్ డీడ్ నిమిత్తం స్టాంప్ డ్యూటీ, మ్యుటేషన్ ఫీజు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆయా శాఖవారు డివిజన్ల వారిగా కాలనీవాసులకు సంక్షేమ సంఘం భవనం లో ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే ఫీజు డబ్బులు కట్టినవారు వేల సంఖ్య లో ఉన్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజు 20 మందికి రిజిస్ట్రేషన్ అవుతుందన్నారు. అందుకు సుమారు ఎనిమిది నెలల సమయం పడుతుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల వారిగా కేంద్రాలు ఏర్పాటు చేసి అధికారులకు అన్ని సౌకర్యాలు కల్పించి రోజుకు 200 మందికి రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఈసేవలో రూ.500 చెల్లించిన వారి ఇళ్ల వెరిఫికేషన్‌కొరకు తొందరలోనే అధికారులను నియమించి కాలనీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. వెరిఫికేషన్ ఐనా డిమాండ్ నోటీసు రాకపోతే ఈసేవకు, మీసేవకు వెళ్లి చెక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని కాలనీలలో సర్వే నంబర్స్, ఇంటి నంబర్స్, ఇంటి యజమాని పేర్లు తప్పు రావడం జరిగిందని వాటిని సరి చేయాలని కోరారు. కలెక్టర్ వారికి ఎడిట్ సదుపాయం కల్పించాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ సిబ్బందితో మాట్లాడి సాధ్యాసాధ్యా లపై చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే 118 జీఓకు సంబంధించి ప్రక్రియలో సవ్యంగా సాగే విధంగా చర్యలు చేపడతా మని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజారెడ్డి, కటికరెడ్డి అరవిందర్‌రెడ్డి, కాలనీ సంఘాల సబ్యులు పోగుల రాంబాబు, గుజ్జ జగన్‌మోహన్, అనసూయ, పుల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపాల్‌ముదిరాజ్, అంజిరెడ్డి, మల్లేష్, మల్లికార్జున్, శేఖర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కృష్ణరెడ్డి, ముత్యంరావు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యువ సంఘర్షణ బహిరంగ సభను విజయవంతం చేయండి : భాస్కర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 6 ప్రభాతవార్త : యువ సంఘర్షణ బహిరంగ సభను విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ఆర్కే పురం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజీలు, విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు విధానాలకు నిరసనగా ఈ నెల 8వ తేదీన సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో యువ సంఘర్షణ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వస్తున్న సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఈరావత్రి అనిల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ పారిజాతనర్సింహారెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జ్యోష్నరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, చరణ్ యాదవ్, బండి మధుసూదన్‌రావ్, సామిడి గోపాల్‌రెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, బ్లాక్ అధ్యక్షులు, కమిటీ సబ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులను ఆదుకోవడం అభినందనీయం : ఎస్ఐ నాగేశ్వరరావు

జిహెచ్ఎంసి కార్మికులకు చెప్పులు పంపిణీ చేస్తున్న ఎస్ఐ నాగేశ్వరరావు

కుషాయిగూడ, మే 6 ప్రభాతవార్త : పారిశుద్ధ కార్మికులను ఆదుకోవడం ఎంతో గొప్ప విషయం అని కుషాయిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని భవానినగర్ అసోసియేషన్ కార్యాల యంలో శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంఘ సేవకులు మిట్టపల్లి విజయ్‌గౌడ్ పద్మల ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు పాదరక్షలు (చెప్పులను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజల ఆరోగ్యం కోసం వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి అహర్నిశలు పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పారిశుద్ధ వైద్యులుగా పేర్కొనాలని మిట్టపల్లి విజయ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విజయ ,గడ్డమీద బాలరాజ్ గౌడ్, కాలనీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఇ-యంత్ర హ్యాకథాన్‌లో ఎంవిఎస్ఆర్ కాలేజీ విద్యార్థి ఘనత

సరూర్‌నగర్, మే 6 ప్రభాతవార్త: ఇ-యంత్ర హ్యాకథాన్ 2023లో నాదర్‌గుల్ లోని ఎంవిఎస్ఆర్ కాలేజీ విద్యార్థి వైర్‌లెస్ రోబోటిక్ హ్యూమన్ హ్యాండ్ తయారీ విషయంలో ఘనత సాధించారు. కాలేజీ సిఎస్ఇ విద్యార్థి వశిష్ట్ జూపూడి సిఎస్ఇ విభాగం ప్రొఫెసర్ అఖిల్ ఖరే, అసిస్టెంట్ ప్రొఫెసర్ సజ నవాన్ మార్గదర్శనంలో రూపొందించిన వైర్‌లెస్‌రోబోటిక్ హ్యూమన్ హ్యాండ్ ప్రాజెక్ట్‌ను ఐఐటి-ముంబై నిర్వహించిన ఇ-యంత్ర హార్డ్‌వేర్ హ్యాకథాన్-2023లో ప్రదర్శించారు. అయితే దేశం నుండి వచ్చిన 35జట్లలో ఎంవిఎస్ ఆర్ విద్యార్థి విజేతగా ఎంపికయ్యారు. ఒక చేయి మాత్రమే కలిగిన దివ్యాంగు ల జీవితాలను మెరుగుపరచడం ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యం. అయితే సామాజిక ప్రయోజనంకోసం తయారుచేసిన ప్రాజెక్ట్‌ద్వారా వైర్‌లెస్ రోబోటిక్ హ్యూమన్ హ్యాండ్‌ను రూపొందించిన విద్యార్థిని వశిష్ట్ జూపూడిని, మార్గదర్శనం చేసిన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను కాలేజీ చైర్మన్ డాక్టర్ కెపి శ్రీనివాసరావు, కార్యదర్శి కృష్ణకుమార్, కోశాధికారి జె.సుధాకర్, కార్యవర్గ సభ్యులు వాసుదేవరావు, ప్రిన్సిపాల్ కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌జిఎస్ మూర్తి తదితరులు అభినందించారు.

కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : కార్పొరేటర్ నరసింహగుప్త

ఎల్.బి.నగర్, మే 6 ప్రభాతవార్త : ఆసుపత్రి డ్రైనేజీ నిర్మాణం కాలనీ ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్త పేర్కొన్నారు. చైతన్యపురిడివిజన్ పండ్లమార్కెట్లో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి చేపడుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు సరైన ప్రణాళిక లేకుండా నిర్మిస్తున్నారని కార్పొరేటర్ అన్నారు.ప్రభాత్‌నగర్‌కాలనీ గణేష్ దేవాలయం రోడ్డుకు కలపడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులుఏర్పడతాయనే విషయాన్ని అధికారులు గుర్తుం చుకోవాలన్నారు. పనులు వెంటనే నిలిపివేయాలని జలమండలి జిఎంకు విజ్ఞప్తి చేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో ఈ విషయంపై మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాలిరెడ్డి, సురేందర్‌రెడ్డి, జయశ్రీ, సుధాకర్, తోట మహేష్‌యాదవ్, రమణ్ రెడ్డి, నాయకులు రుద్రారపు శంకర్, హరిబాబు, రాంమోహన్ పాల్గొన్నారు.

ఈ నెల 10 నుంచి శ్రీహనుమజ్జయంతి ఉత్సవాలు

ఎల్.బి.నగర్, మే 6 ప్రభాతవార్త : కొత్తపేట మారుతినగర్‌లోని శ్రీ ప్రసన్నాం జనేయస్వామి, శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి వారి దేవాలయంలో ఈనెల 10వ తేదీ నుంచి 15వరకు 6 రోజులపాటు శ్రీ హనుమ జ్జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్న ట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా 10వ తేదీన స్వామివారికి లక్ష తులసీదల పూజ, 11వ తేదీన విశేష దధ్యా భిషేకము, భక్తిపూర్వక సాంస్కృతిక కార్యక్రమాలు, 12వ తేదీన స్వామివారికి లక్షమల్లెపూలతో అర్చ న, సాంస్కృతిక కార్యక్రమాలు, 13వ తేదీన విశేష అభిషేకము, సామూహిక సహస్ర సింధూరార్చన, సాంస్కృతిక కార్యక్ర మాలు, 14వ తేదీన శ్రీ హనుమజ్జయంతి సందర్భంగా పంచసూక్తములతో పంచామృతాభిషేకము, శత సహస్ర నాగవల్లి పత్రపూజ, సహస్రఫలార్చన, హనుమత్ రథోత్సవము తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 15వ తేదీన అష్టోత్తర పూజ అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాదం అందజే యడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దేవాలయ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

బ్లైండ్ ఫుట్ బాల్ ప్రపంచకప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఘన సన్మానం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీల మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, మే 6 ప్రభాతవార్త : బ్లయిండ్ ఫుట్ బాల్ క్రీడలో రాణిస్తున్న క్రీడా కారులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. యూకేలో జరుగబోయే ఏసియా వరల్డ్ బ్లయిండ్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనా నాగ గేయని, జాతీయ పోటీలకు రాణిస్తున్న అఖిలేష్‌లు తార్నాకలోని కార్యాలయంలో డిప్యూటీ మేయర్, శోభన్‌రెడ్డిని కలిశారు. దీంతో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, మోతె శోభన్‌రెడి క్రీడా కారులను ఘనంగా సత్కరించి అభినందించారు. క్రీడాకారులకు అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తున్న మహేందర్ రెడ్డిని వారు అభినందించారు. తెలంగాణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం దక్కడం మనకు గర్వకారణమని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. తమకు సహకరిస్తున్న ఆర్టీసీ ఎండి సజ్జనార్, డిప్యూటీ మేయర్‌కు వారు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం రక్తదానానికి సంభందించి రూపొందించిన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు.

కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 6 ప్రభాతవార్త : సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 8వ తేదీన జరగనున్న నిరుద్యోగ యువ గర్జన సభను విజయవంతం చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు ఎల్బీనగర్‌లోని పలు విద్యాసంస్థల కోచింగ్ సెంటర్లలో శనివారం రామ్‌రెడ్డి సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని కోరారు. బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరవుతానని తెలిపారు. నిరుద్యోగులు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారమైందని ఇంటికో ఉద్యోగిస్తామని సిఎం కేసీఆర్ యువతను మోసం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సభకు విద్యార్థులు, యువత వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సంకపెల్లి సుధీర్‌రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్‌రెడ్డి, కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు కిషోర్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి, మే 6 ప్రభాతవార్త : ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి కాలనీలో కార్పొరేటర్ వై ప్రేమ్‌కుమార్, జలమండలి మేనేజర్ వేణుగోపాల్ నాయుడుతో కలిసి డ్రైనేజి మ్యాన్ హోల్ పొంగి వాటర్ ఓవర్ ఫ్లో అయి రోడ్డు పైకి వచ్చిన మురికి నీటిని మోటార్ సహాయంతో పంపింగ్ చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించడమే తన కర్తవ్యమన్నారు. కాలనీలలో సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తనకు తెలుపాలని వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్, భాస్కర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంకగాంధీ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి : మేయర్ పారిజాత

సన్నాహక సమావేశానికి హాజరైన పారిజాత, నర్సింహారెడ్డి తదితరులు

సరూర్‌నగర్, మే 6 ప్రభాతవార్త: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 8న సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరిగే యువ సంఘ ర్షణ సభను విజయవంతం చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బడంగ్‌పేట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ కార్యా లయంలో అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజర య్యే సభ విజయవంతం కోసం కార్పొరేషన్ కాంగ్రెస్ తరపున చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భగా ఆమె పార్టీ నాయకులకు పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, మహిళాధ్యక్షురాలు అమృతానాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జిల్లెలగూడలో కనుల పండువగా శ్రీవారి చక్రతీర్థం వేడుకలు

కోనేరులో స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న ప్రధాన పూజారి రామాచార్యులు

సరూర్‌నగర్, మే 6 ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో ఉత్తర ద్వారం ఉన్న అతి పురాతనమైన దేవాలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ గ్రామం లో గల శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీవారి అధ్యయనోత్సవ సహిత సప్తాహ్నిక బ్రహ్మోత్సవాల్లో శనివారం చక్ర తీర్థం కార్యక్రమం కనుల పండువగా జరిగింది. రుత్వికుల ఆధ్వర్యంలో ఉద యం ఆరాధన, నిత్య హోమం, బలిహరణం, మహా పూర్ణాహుతి నిర్వహించి న అనంతరం స్వామి వారి చక్రతీర్థ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయ గర్భగుడి నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా దేవాలయ ఆవరణలోని ప్రాచీన కొలనులోకి తీసుకొ చ్చి భక్త జనుల సమక్షంలో చక్రస్నానం చేయించారు. అనంతరం అమృతోత్స వం, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కార్పొ ్రేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, ప్రధాన పూజారి డింగరి రామాచార్యులు, రాఘవాచారి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రూ.కోటి నిధులు మంజూరు చేయించిన మంత్రికి కృతజ్ఞతలు

కాగా జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి రూ.కోటి నిధులను మంజూరు చేయించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, మౌళిక వసతులు, భక్తులకు సౌకర్యాలు తదితర వాటి కోసం మంత్రి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం పట్ల ఆయన ధన్యావాదాలు తెలిపారు.

మాసబ్ చెరువు అక్రమాలను అడ్డుకోవాలి

అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని అఖిలపక్ష నాయకుల డిమాండ్

సమావేశంలో పాల్గొన్న అఖిల పక్ష నాయకులు

తుర్కయంజాల్, మే 6 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీపరిధిలోని మాసబ్ చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే అడ్డుకోవాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేసారు. శనివారం పరిధి కమ్మగూడలో అఖిల పక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసబ్ చెరువులో పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా మట్టిని నింపి చెరువును పూడ్చి నిర్మా ణాలు చేపడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవా లని కోరారు. అధికారులు స్పందించని యెడల పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సబ్యులు కొత్తకుర్మా శివకుమార్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్లు కళ్యాణ్‌నాయక్, కోశికే ఐలయ్య, టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు రావుల వీరేశం, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు రమేష్, బిఎస్పీ అధ్యక్షులు బాబు, సిపిఎం నాయకులు కిషన్, నాయకులు నర్సింహా, కరుణాకర్, పురుషోత్తం, కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, తుల్లా నరసింహ గౌడ్, అరుణ్ కుమార్, కాకుమాను చెన్నయ్య, నక్క శేఖర్‌గౌడ్, అజయ్‌గౌడ్, హనుమంతుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి :ఇంఛార్జి వైస్‌ఛాన్స్‌లర్ విజ్జులత

విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేస్తున్న ఇంఛార్జి వైస్ ఛాన్స్‌లర్ విజ్జులత, చిత్రంలో డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, మే 6 ప్రభాతవార్త : ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని తెలుగు మహిళా విశ్వ విద్యాలయం ఇంఛార్జి వైస్ ఛాన్స్‌లర్ ఎం. విజ్జులత, పద్మశ్రీ శాంతిసిన్హా ప్రొఫెసర్ సూర్యధనంజయ్‌లు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని అనిబిసెంట్ మహిళా కళాశాలలో నిర్వహించిన కాన్వకేషన్ సెర్మనీ, వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ అమ్మాయిలు, వివిధ రకా ల భయాలను జయించి, ఇష్టపడి, కష్టపడి సాధన చేసి విజయాలను సాధిం చాలన్నారు. ఆడపిల్లలు అవకాశాలను అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎద గాలని ఎదిగిన కొద్ది వినయంగా ఉండాలన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు డిగ్రీ విద్య ఆరంభం మాత్రమే కావాలని, అంతం మాత్రం కాకూడదని అన్నారు. అదే విధంగా నైపుణ్యతను నిరంతరం కఠిన సాధన చేసి వృద్ధి పరుచుకుని అభివృద్ధి బాటలో నడవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి విద్యార్థినుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖారెడ్డి మాట్లాడుతూ 1994వ సం వత్సరంలో 52 మంది విద్యార్థులతో ప్రారంభించిన కళాశాల నేడు 1500 మంది విద్యార్థులతో దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విద్యార్థినులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, మే 6 ప్రభాతవార్త : అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకు రావాలని బియన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని విజ యపురి కాలనీలో జరుగుతున్న సి.సి.రోడ్డు నిర్మాణపు పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని కాలనీలకు మౌలిక వసతులు కల్పించడమే తన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పివిబిడి శర్మ, సెక్రటరీ రంగప్ప, కె ఎస్ శర్మ, పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ శర్మ, డివిజన్ కార్యవర్గ సబ్యులు మహేందర్‌రెడ్డి, కాలనీ సబ్యులు కృష్ణగౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జలమండలి జీఎం రమణారెడ్డి గుండెపోటుతో మృతి

తార్నాక, మే 6 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జలమండలి జీఎం రమణారెడ్డి శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మొదట తార్నాక జల మం డలి మేనేజర్‌గా, డీజీఎంగా అనంతరం సికింద్రాబాద్ జీఎంగా పనిచేశారు. రమణా రెడ్డి మృతి పట్ల డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి తీవ్ర దిగ్భాంతి, ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో నిరంతరం పరితపించే నిబద్ధత కల్గిన అధికారి రమణారెడ్డి ఆకస్మిక మరణం తమను ఎంతో కలిచి వేసిందని డిప్యూటీ మేయర్ ఆవేదన వ్యక్తం చేశారు. రమణారెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు మరో ధైర్యం ఇవ్వాలని ఆమె కోరారు.

అన్ని వర్గాలకు బిఎల్ఆర్ ట్రస్ట్ అండ

కుషాయిగూడ, మే 6 ప్రభాతవార్త : సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బిఎల్ఆర్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని హెచ్చి కాలనీ మీర్పేట్ డివిజన్ క్రీస్తు రక్షణ సువార్త ప్రార్థన మందిరంలో ఆయన వార్షికోత్సవంలో హాజరై పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం క్రిస్టియన్ అని తేడా లేకుండా అన్ని వర్గాలకు తాము అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి,చర్చి నిర్వాహకులు అబ్రహం సుశీల శంకర్ కటార్ల భాస్కర్, దూసరి నవీన్‌గౌడ్, నాదెండ్ల నవీన్, కుమార్, చింటూ, యాదవ్, మనీష్ శరవన్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

సైదాబాద్, మే 6 ప్రభాతవార్త: గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని, ఎంతోకాలంగా పెండింగ్‌లోఉన్న గురుకుల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సాంఘిక సంక్షేమ గురుకులాల సిబ్బంది సంఘం(1124/1986) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. నూతన సచివాలయ